Reg. No. 1118. విడివత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder K NAGESWARA RAO Editor S SAMBHU PRASAD

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 1-5-43 No. 25

రాజప్రతినిధి క్రొత్త ఆర్డినెన్సు

విచారణలోనున్న కేసులకుకూడ వర్తించునని

అలహాబాదు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయము

అలహాబాదు, ఏప్రెల్ 30.—

"ఈనెల 28 వ తేదీని గవర్నరు జనరలు చేసిన ఆర్డినెన్సుకు డి ఐ. ఆర్ 26 వ నిబంధనను గడచిన కాలంనుంచిన్నీకూడ మళ్లీ న్యాయసమ్మతమైన దానినిగా చేసే అధికారంవుంది గనక యీ నిబంధన న్యాయసమ్మతమైనది కాదని ఫెడరలుకోర్టువారు యిటీవల చేసిన తీర్పును యిటుపైని అమలు జరపడాని కెంతమాత్రమున్ను వీలులేకుండా దానిని ఘా ఆర్డినెన్సు రద్దుచేసేసింది" అని తాను అభిప్రాయపడుతున్నట్లుగా యీవాళ అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. అందువల్ల కమలావతి తివారీ సర్దారుసింగు మహమతు, సంతోషకుమారుగార్లను వదలివేయగోరతూ వారి పక్షాన సర్ తేజబహాదరు సప్రూగారు దాఖలుచేసిన హాబియసు కార్పసు దరఖాస్తులను మూడిటినీ కూడా ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు.

వీరి ముగ్గురి పక్షమున ఫెడరలుకోర్టులో అపీలు చేసేందుకు అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతి నిచ్చారు.

సర్ సప్రూగారి వాదం

ఈ వాదాన్ని ఆక్షేపిస్తు సర్ తేజ్ బహాదరు సప్రూగారు రీలాగు చెప్పారు —

(1) శాసనసభలవారి నిర్ణయమును తోసి రాజని దానిస్థానంలో తన నిర్ణయమును వుంచడానికి 1935 ఇండియా ప్రభుత్వచట్టంలోని సెక్షనులలో యేసెక్షను వల్లకూడా గవర్నరు జనరలుకు అధికారం లభించగు గనుక భారతశాసనసభవారు ఒక విషయాన్ని చెప్పదలచారుగాని దానినివారు సరిగా చెప్పలేకపోయారు అనిగాని లేకపోతే ఆసంగతిని పొరబాటుగా చెప్పారనిగాని గవర్నరు జనరలు అనగూడదు.

గవర్నరు జనరలు ఒక ఆర్డినెన్సును 1935 యిండియాప్రభుత్వ చట్టం షెడ్యూలులో 72 వ సెక్షను క్రింద అధికారంకలుగుతుంది ఈ సెక్షనువల్ల తప్ప మరేసెక్షనువల్లను దీన్ను చేసేందుకు గవర్నరుజనరలుకు అధికారం కలగదు ఈ సెక్షనువల్ల కారణమును ముందు జరగవలసిన విషయంలోమాత్రమే వుపయోగించాలి కాని జరిగిపోయినవాటి విషయంలో వుపయోగించగూడదు మొదటి ఒక నిబంధన న్యాయశాస్త్రానికి విరుద్ధంగానే వున్నదనియేడల యీ సెక్షను దానిని న్యాయశాస్త్రసమ్మతమైనదిగా చేయడానికి గవర్నరు అధికారం లభించదన్న విషయము పదములోని భావమును శ్రద్ధగా చదివి అందరికీ కూడా చాలా స్పష్టంగా కనుపిస్తుంది

జరిగిపోయిన కాలానికి కూడా చేలాగు గవర్నరు జనరలు ఆర్డినెన్సును చేయగలిగినా కూడా ఈ విధంగా చేయడానికి పూర్వమే కోర్టులలో చేయబడిన దరఖాస్తులను ఎత్తులు తిరస్కరించడానికి దీనివల్ల వారికి అధికారం లేదు, అని యీ ఆర్డినెన్సులో పేర్కొనబడివుంటే తప్ప కోర్టులలోవున్న దరఖాస్తులకు యీ ఆర్డినెన్సు వర్తింపజేయగూడదు.

క్రొత్త

ఇదివరకే సర్ తేజ బహాదరులోని కారణాలు

న్యాయమూర్తి ఈ ఆర్డినెన్సు తీర్పులలో దాఖలు చేయడా యీ ఆర్డినెన్సుల్లో యిమ్మని చేర్చబడిన నిబంధనలు గతంనుంచిన్నీ అనే అందట్టంలో యీ యిప్పుడున్న మళ్లీ వ్రాయడానికి అధికారాన్ని దాఖలులను చేసేందుకుగా వుంటుందని చేసిన తీర్పులో

బ్రిటిషువారున్ను అమెరికను గవర్నమెంటున్ను వ్యవహరించవలెను.

బ్రిటిషు గవర్నమెంటున్ను అమెరికను గవర్నమెంటున్ను రష్యకు పోలెండుకు సంభవించిన తగాదాను పరిష్కరించి సమాధానపరచుటకు పూనుకొన్నారు కాని యీపని నిదానంగా దీర్ఘకాల కృషివల్ల సెరవేరవలసినదై యున్నది.

ఆస్ట్రేలియా ప్రధానమంత్రిఅభిప్రాయం

పెర్తు, ఏప్రెలు 30 —

ఆస్ట్రేలియా ప్రధాన మంత్రియగు కర్టిను గారిట్లు చెప్పిరి.

గత 20 సం॥ ల నుండియు రష్యాయెడల విముఖత్వము కలవనట్లుగా ప్రచారము చేయబడెను. అట్టి సందర్భములో యీ రష్యా-పోలెండు తగాదా విషయంలో సత్యమైన అభిప్రాయములు ప్రజలకు కలుగుట కష్టము. ప్రజలకు సరియైన అభిప్రాయ ధోరణి కలుగనట్లుగా ప్రచార ప్రబోధములను ప్రజలలో చేయవలసిన బాధ్యత ప్రభుత్వము వారిదై యున్నది. అట్టి బాధ్యతను ప్రభుత్వమువారు వహించని యెడల దేశము నానాసంక్షోభస్థితిపాలు కాగలదు. దేశమంతయు భిన్నభిన్న రాజకీయ కక్షులమయమైన యెడల, ఫ్రాన్సుకు పట్టినగతియే ఏ యితర దేశమునకైనను పట్టును

పోలెండు విప్లవకారులచే జర్మను గూఢచారులకు మరణదండన

పోలెండులో ఒక రహస్య విప్లవసంఘం కలదు. 7 గురు జర్మను గూఢచారులను పోలీసులకును, 20 మంది ఇతర జర్మనులకును ఇటీవల 4 దినములలో సదరు రహస్య విప్లవసంఘం మరణదండన విధించెను.

డచ్చి సైనికోద్యోగుల అరెస్టు

జ్యూరిచ్, ఏప్రెలు 30 —

1942 సం॥ మేలో విడుదల చేయబడిన డచ్చి సైనికోద్యోగులను యితరసైనికులందరిని అరెస్టుచేయుమని హాలెండులో జర్మనుసేనాని క్రిస్టియాన్సెన్ వారిని సూరత్ జీలంపతికి

విచారణ ఆలోచనల రద్దు

పోలాండు రష్యా తగాదా పర్యవసానం

లండను, ఏప్రెలు 30 —

ఏప్రిలు 29 న పోలెండు మంత్రి మండలి ప్రకటనలో లండనులో రష్యాలో పోలెండు పౌరులెంకు వద్ద వేలకొలది పోలెండు పౌరులు ఉద్యోగులు హత్య గావింపబడినట్లుగా వర్తమానములు ప్రకటించియున్న స్థలమున కు రెడ్ క్రాసు సంఘమువారిని వెళ్లి దరియాప్తు చేయవలసినదని పోలెండుప్రభుత్వం కోరియుండెను. ఈ విషయమును పైజెప్పిన ఏప్రెలు 29 తేదీ ప్రకటనయందు పోలెండుప్రభుత్వం ప్రస్తావించియుండలేదు. ఇందుకు కారణము యీ విధంగా చెప్పబడెను —ఆ ప్రదేశానికి రెడ్ క్రాస్ సంఘమువారు పోవుటకున్ను విచారణ చేయుటకున్ను సాధ్యముకాదని తెలియజేసిరి అందువల్ల పోలెండుప్రభుత్వపు దరఖాస్తు రెడ్ క్రాస్ సంఘమువారి నిరాకరణచే రద్దుయైనది

దక్షిణవేల్సు గనుల కార్మిక మహాసభ తీర్మానము

పోలెండు గవర్నమెంటుతో సంబంధమును తెంపుకొనుటలో రష్యాప్రభుత్వం చాలా మంచిపని చేసినదనిన్ని, రష్యా ప్రభుత్వం చేసినపని అవశ్యకర్తవ్యమనియు రష్యా బ్రిటిషుప్రభుత్వము అభిమానం పొందు ఇంగ్లాండులోని దక్షిణ వేల్సు మహాసభవారు తీర్మానించారు.

రాజప్రతినిధి క్రొత్త ఆర్డినెన్సు

విచారణలోనున్న కేసులకుకూడ వర్తించునని

అలహాబాదు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయము

అలహాబాదు, ఏప్రెల్ 30.—

"ఈనెల 28 వ తేదీని గవర్నరు జనరలు చేసిన ఆర్డినెన్సుకు డి ఐ. ఆర్ 26 వ నిబంధనను గడచిన కాలంనుంచిన్నీకూడ మళ్లీ న్యాయసమ్మతమైన దానినిగా చేసే అధికారంవుంది గనక యీ నిబంధన న్యాయసమ్మతమైనది కాదని ఫెడరలుకోర్టువారు యిటీవల చేసిన తీర్పును యిటుపైని అమలు జరపడాని కెంతమాత్రమున్ను వీలులేకుండా దానిని ఘా ఆర్డినెన్సు రద్దుచేసేసింది" అని తాను అభిప్రాయపడుతున్నట్లుగా యీవాళ అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. అందువల్ల కమలావతి తివారీ సర్దారుసింగు మహమతు, సంతోషకుమారుగార్లను వదలివేయగోరతూ వారి పక్షాన సర్ తేజబహాదరు సప్రూగారు దాఖలుచేసిన హాబియసు కార్పసు దరఖాస్తులను మూడిటినీ కూడా ప్రధాన న్యాయమూర్తి కొట్టివేశారు.

వీరి ముగ్గురి పక్షమున ఫెడరలుకోర్టులో అపీలు చేసేందుకు అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతి నిచ్చారు.

సర్ సప్రూగారి వాదం

ఈ వాదాన్ని ఆక్షేపిస్తు సర్ తేజ్ బహాదరు సప్రూగారు రీలాగు చెప్పారు —

(1) శాసనసభలవారి నిర్ణయమును తోసి రాజని దానిస్థానంలో తన నిర్ణయమును వుంచడానికి 1935 ఇండియా ప్రభుత్వచట్టంలోని సెక్షనులలో యేసెక్షను వల్లకూడా గవర్నరు జనరలుకు అధికారం లభించగు గనుక భారతశాసనసభవారు ఒక విషయాన్ని చెప్పదలచారుగాని దానినివారు సరిగా చెప్పలేకపోయారు అనిగాని లేకపోతే ఆసంగతిని పొరబాటుగా చెప్పారనిగాని గవర్నరు జనరలు అనగూడదు.

గవర్నరు జనరలు ఒక ఆర్డినెన్సును 1935 యిండియాప్రభుత్వ చట్టం షెడ్యూలులో 72 వ సెక్షను క్రింద అధికారంకలుగుతుంది ఈ సెక్షనువల్ల తప్ప మరేసెక్షనువల్లను దీన్ను చేసేందుకు గవర్నరుజనరలుకు అధికారం కలగదు ఈ సెక్షనువల్ల కారణమును ముందు జరగవలసిన విషయంలోమాత్రమే వుపయోగించాలి కాని జరిగిపోయినవాటి విషయంలో వుపయోగించగూడదు మొదటి ఒక నిబంధన న్యాయశాస్త్రానికి విరుద్ధంగానే వున్నదనియేడల యీ సెక్షను దానిని న్యాయశాస్త్రసమ్మతమైనదిగా చేయడానికి గవర్నరు అధికారం లభించదన్న విషయము పదములోని భావమును శ్రద్ధగా చదివి అందరికీ కూడా చాలా స్పష్టంగా కనుపిస్తుంది

జరిగిపోయిన కాలానికి కూడా చేలాగు గవర్నరు జనరలు ఆర్డినెన్సును చేయగలిగినా కూడా ఈ విధంగా చేయడానికి పూర్వమే కోర్టులలో చేయబడిన దరఖాస్తులను ఎత్తులు తిరస్కరించడానికి దీనివల్ల వారికి అధికారం లేదు, అని యీ ఆర్డినెన్సులో పేర్కొనబడివుంటే తప్ప కోర్టులలోవున్న దరఖాస్తులకు యీ ఆర్డినెన్సు వర్తింపజేయగూడదు.

క్రొత్త

ఇదివరకే సర్ తేజ బహాదరులోని కారణాలు

న్యాయమూర్తి ఈ ఆర్డినెన్సు తీర్పులలో దాఖలు చేయడా యీ ఆర్డినెన్సుల్లో యిమ్మని చేర్చబడిన నిబంధనలు గతంనుంచిన్నీ అనే అందట్టంలో యీ యిప్పుడున్న మళ్లీ వ్రాయడానికి అధికారాన్ని దాఖలులను చేసేందుకుగా వుంటుందని చేసిన తీర్పులో

నాగపూరు హైకోర్టులో రెండు దరఖాస్తులు

నాగపూరు, ఏప్రెల్ 30 —

26 వ నిబంధనక్రింద అరెస్టుచేయబడి మధ్యరాష్ట్రాలలో చెరసాలలలో సెక్యూరిటీ ఖైదీలుగా వుంచబడిన రాష్ట్రీయ స్వయంసేవకసంఘానికి కాంగ్రెసు అధ్యక్షుడు ఆర్ ఎస్. రూయికరుగారినిన్ని యిండిపెండెంటు పత్రిక ప్రొప్రయిటరు ఏ జే. పిమోరాయిగారినిన్ని వదలి పెయవలెనని కోరుతూ వారి న్యాయవాదులు యీవాళ నాగపూరు హైకోర్టులో న్యాయమూర్తులు పోలకు, పురానికుగార్ల యెదుట దరఖాస్తులను దాఖలుచేశారు అలహాబాదు హైకోర్టులో సప్రూగారు తెలిపిన కారణాలనే వీరు కూడా యీ కోర్టులో తెలియజేశారు

బొంబాయి హైకోర్టులో విచారణ

బొంబాయి, ఏప్రెలు 30.—

26 వ నిబంధనకింద అరెస్టుచేయబడిన వారిని నలుగురినిన్ని వదలివేయవలెనని బొంబాయి హైకోర్టు జెకేషనుజడ్జీ న్యాయమూర్తి ఎం. సి. చాగలాగారి యెదుట దాఖలు చేయబడిన నాలుగు దరఖాస్తులను గురించి నిన్నీ యీవాళ పొద్దున్న న్యా॥ చాగలా గారి భవనంలోనే విచారణ జరిగింది.

వేసంగి సెలవులలో కేసులను విచారణ చేయడానికి మాత్రమే మిమ్మలిని ఒక్కరిని న్యాయమూర్తిగా హైకోర్టువారు యేర్పరిచారు. యిటువంటి హాబియసు కార్పసు దరఖాస్తులను హైకోర్టులో న్యాయమూర్తులు ఒక డివిజను బెంచిగా యేర్పడి విచారణ చేయవలెను. గాని ఒకేఒక్క జడ్జీ వీటిని విచారణ చెయ్యగూడదు. అని హైకోర్టు నిబంధనలలో 26 వ నిబంధనలో వున్నది గనక యీ నాలుగు దరఖాస్తుల విషయంలోను దొరతనంవారికి మీరు నోటీసులను పంపగూడదు అని యీవాళ న్యా॥ చాగలాగారి యెదుట ప్రభుత్వంవారి పక్షమున వాదించిన సర్ జెమ్షెడ్జీకాంగాగారు విన్నవించారు.

ఇటువంటి దరఖాస్తులలో దొరతనంవారికి నోటీసులను పంపుటకు మాత్రమే కాకుండా తీర్పు చెప్పడానికి కూడా వకేవక్క న్యాయమూర్తికి సైతము అధికారం వుందని రెండవ నిబంధనలో 22 వ క్లాజులో వున్నదని దరఖాస్తుదారుల పక్షాన వాదించిన ఆర్. ఏ. జహాగీర్దారుగారు విన్నవించారు

మేనెల 10 వ తేదీలోగా ప్రధాన న్యాయమూర్తి వీటినిగురించి విచారణ చేయడానికి ప్రత్యేకంగా వకపుంజెంచిని యేర్పాటు చేయదలచిన యడల అందుకు వారికి అవకాశంకలగజేసే నిమిత్తం మేనెల 10 వ తేదీకి మళ్లీ వాయిదావేశానని న్యా॥ చాగలాగారు న్యాయవాదులకు తెలియజేశారు.

ఆహారవస్తువుల హెచ్చునిల్వకు శిక్ష

ఇండియా డిఫెన్సురూలు సవరణ

బొంబాయి, ఏప్రెలు 30.—

ఇండియా డిఫెన్సురూలు 81 సవరణ చేయబడినది. ఎవరైనా హెచ్చుగా ఆహారవస్తువులను నిల్వచేసి యుంచినయెడల అందుకు శిక్షగా అట్టివరకు సర్కారు దాఖలు చేయబడునని సవరింపబడిన క్రొత్తరూలులో కలదు. ఆహారవస్తువుల కంట్రోలు ఆర్డరు కూడా తదనుగుణముగా సవరింపబడెను. నేడు విచారణచేసెడి మేజస్ట్రీటు ఏ నిల్వవరకు విషయంలో నేరారోపణ చేయబడెనో ఆ నిల్వవరకును సర్కారుకు దాఖలు చేయవలసినదిగా ఆర్డరు చేయవచ్చును

చిల్లరవ్యాపారస్థులకు కూడా కొయిట్టి నిబంధన వర్తించు నిమిత్తమై చిల్లర వర్తక వ్యాపారకంట్రోలు ఆర్డరుకూడా సవరించుటకు ఇండియా గవర్నమెంటు ఒక ప్రకటన చేశెను.

మెజ్జెజ్ ఎల్ బాబు ప్రదేశమున తీవ్రయుద్ధం

చాలాకొండలు బ్రిటను స్వాధీనమగుచున్నవి

లండను, ఏప్రెలు 30:—

ఉత్తర ట్యూనీసియా మధ్యభాగమున రెండు చోట్ల యుద్ధము భయంకరముగా కొనసాగుచున్నది మెజ్జెజ్ ఎల్ బాబుకు 12 మైళ్ల ఈశాన్యమున, సిడిఅబసుల్లావద్దను, మెజ్జెజ్ ఎల్ బాబుకు ఇంకను ఈశాన్యమున కొంతదూరమున టెబూర్బాకు సమీపమునగల జెబెల్ జాబ్రోకొండ దగ్గరను సిడిఅబసుల్లాను ప్రథమ బ్రిటిషు సైన్యము నిన్న స్వాధీనపరచుకొనెను శత్రువు ఈ స్థలమును రాబట్టుకొనుటకు రోజు రోజంతయు పడిన పాట్లన్నియు వ్యర్థమైనవి.

టెబూర్బాచద్దద జెబెల్ జాబ్రోకొండ భాగమును బ్రిటిషువారు పట్టుకొనగా జర్మనులు తిరుగుదాడి గావించిరి కాని బ్రిటిషు సేన చెక్కుచెదరకుండ నున్నది.

శత్రు తిరోగమనం

ఈ మెజ్జెజ్ ఎల్ బాబు ప్రాంతమున జర్మనులు ఒక్కొక్క కొండను వదలి పారిపోవుచున్నారు. కొంతదినములుగా జరుగుచున్న పోరాటములో నిన్న జరిగిన పోరాటము చాలా భీషణముగా నుండెను.

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.—

"ట్యూనీసియా యుద్ధములో క్రొత్త ఘట్టము సంప్రాప్తమైనది. మిత్రమండలి విజృంభణము హెచ్చును హెచ్చును శత్రువు కూడ తన కున్నంతవరకు బలమైన సేనలు పంపుచున్నాడు. వీలైనంత వ్యవధిని సంపాదించుట కతని ప్రయత్నము. ఎన్నిసార్లు జర్మను లెదురుతిరుగుచున్నను మెజ్జెజ్ ఎల్ బాబుప్రాంతమున బ్రిటిషుసేన కొంచెమైనను వెనుకకు తగ్గుటలేదు"

అమెరికను సేన

అమెరికనుసేన సిడిఎల్ సీరుకు 4 మైళ్ల దూరమునగల 609 వ కొండ అను పేరుగల కొండ నుతన ఆక్రమణలోనికి తెచ్చుకొని, ఎత్తివచ్చిన జర్మనులను చీల్చి చెండాడెను.

ఉత్తరట్యూనీసియా దక్షిణభాగము

ఉత్తర ట్యూనీసియా మధ్యభాగమున స్థితిగతులు పైరీతిగానుండగా ఉత్తర ట్యూనీసియా దక్షిణభాగమున పొంటుడూఫాసుకు 15 మైళ్ల ఆగ్నేయమునగల ఫాసువద్దనున్న జెబెల్ జెర్ఫాఫ్లాకొండను ఫ్రెంచివారు పూర్తిగా తమ అదీనమునకు తెచ్చుకొనిరి.

అష్టమబ్రిటిషుసైన్యము ఎల్ఫిడవిల్లి ప్రదేశమున కొలదిగా సంరంభించెను. ఇచ్చట శత్రువుచేసిన తిరుగుదాడి కొద్దిగా ఫలించినది.

బిజర్టాకు 25 మైళ్ల దూరము

ఉత్తరట్యూనీసియా ఉత్తరభాగమున కోస్తామీదుగా బిజర్టాకుపోవు అమెరికను సైన్యము బిజర్టాకు 20 మైళ్లదూరమునకున్నది. బిజర్టాపట్టణమును సరస్సును దానికి కనుపించుచున్నవి. గారాయిటాచ్ కల్ సరస్సుకు 7 మైళ్ల దూరమునన్న స్థలమును అమెరికనులు చేరుకొనిరి.

"జర్మనులు కోరితెచ్చివెట్టుకొన్న రెండవరంగం"

ఇండియామంత్రి అమెరీగారు బర్మింగాంలో ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి —

శత్రువుకు ట్యూనీసియాలో రెండవరంగము మేము ఏర్పరుపదలపలేదు కాని అతనే అచ్చటికి టాంకులు విమానములు సేనలు ఎక్కువగా పంపుటవల్ల యుద్ధము ముమ్మరమై అతనికి రెండవ రంగముగా ఏర్పడినది. ఎక్కువ శత్రుబలమును ట్యూనీసియా యుద్ధరంగమునకాకర్షించుటవల్ల రష్యాకు ఒత్తిడి గ్రగ్గినదని చెప్పవచ్చును. ఇంత శత్రుకాల్బలమును నౌకా విమానబలములను నాశనము చేయుటకు ట్యూనీసియాయే చాలా అనుకూలమగు స్థలము తొందరపడి యూరోపులో కాలుపెట్టిన ఇంత మంచి ఫలితము కలిగియుండెడిది కాదు. బ్రిటిషు సామ్రాజ్య దేశములవారు మనకు ఎంతో తోడ్పడుచున్నారు. వారికి మనము కృతజ్ఞులము."

జ

బ్రి

మేది
రష్యన
"ప్రా
లించిన
సాధ్యకా
చలి
ఈ
రెండ
మయె
లక్షల
కారు
గ్రామ
నండి
ప్రా
అపజయ
పునర్వ
టకు శత్రు
తప్పించుకొ
బయటపడెను.

బ్రిటను అమెరి

చలికాలములో ర
జరుగుచున్న సమయము
బయలుదేరిన బ్రిటిషుసేనలు
ట్యూనీయాలను శత్రురహిత
బ్రిటిషు అమెరికనుసేనలు ట్యూ
అఖండముగా పోరుచున్నవి. బ్రిటిషుల
కను విమానములు నిత్యము జర్మనీ ఇటలీల
కెగిరి యుద్ధపరిశ్రమలను రూపులేకుండ
ధ్వంసము చేయుచున్నవి.

బ్రిటను అమెరికాలు రష్యాయును ఏకకాలమున జర్మనీపై దెబ్బకొట్టుటకు ఇదే మొదటిసారి. ఇందువల్ల ప్రపంచ యుద్ధగతి మారిపోయినది. హిట్లరును జయించుటకు బలయు స్థితిగతు లేర్పడినవి.

జర్మనీపతనదశ

జర్మనీ తన బలహీనతను ఒప్పుకొనక తప్పనదికాదు. ఆ బలహీనత అనేకమగు

ప్రే
నిరంత
పాటుపడుచు

ఎక్కువ సహాయ సరము

కాని బయటినుండి రష్యాకు ఎక్కువ ఫిరంగులు విమానములు మందుసుండ్లు రావలెను.

"ఆలస్యము మనకు పనికిరాదు"

"జర్మను అపజయము సమీపగతము."

ప్రత్తివ్యాపారము: పంటజట్టీ నిషేధం

ఇండియా ప్రభుత్వ ప్రకటన

ఢిల్లీ, ఏప్రెలు 30.—

ప్రత్తి పంట మహసూలు కాక పూర్వమే రాబోయే పంటకు ముందుగా బేరము యిచ్చి కంట్రాక్టులు యేర్పరచుకొనే జట్టివ్యాపారం చేయరాదని ఇండియా గవర్నమెంటువారు 1943 ఏప్రెలు 1 నేడు ప్రకటించి యుండిరి. అట్టి వ్యాపారం చేసేవారు శిక్షింపబడుదురని నేడు ఇండియా ప్రభుత్వ గెజెట్టులో ప్రకటింపబడెను అట్టి జట్టివ్యాపారం చేసెడివారికి 8 సం॥లు జైలు శిక్షగాని, జరిమానాగాని రెండున్ను గాని విధింపబడును. 30-4-1943 లేదీకి పిమ్మట అట్టిబేరాలు చేసేవారికి యీ శిక్షలు విధింపబడును. అట్టి కంట్రాక్టులు చెల్లనేరవు

ఈ సంవత్సరపు పంటకు ఇదివరలోనే కొందరు బేరాలు పుచ్చుకొనియున్నారు. అట్టి కంట్రాక్టులను వీలైనంతవరకు పరిష్కరించి ఎత్తివేయించుటకు ఏ సాధనోపాయములను అవలంబించవలెనో ఇండియా గవర్నమెంటు ఆలోచించుచున్నది ఆ విషయమై త్వరలోనే ఒకప్రకటన చేయబడును. పైజెప్పిన ఆర్డరు వెంటనే అమలులోనికి వచ్చును.

రూ 20 కోట్ల ఇండియా డిఫెన్సు ఋణము

1946 సం॥ ఋణపత్రములు: నూటికి రూ 3 చొ॥ వడ్డీ

ఢిల్లీ, ఏప్రిలు 30.—

ఇదివరలో ఇండియా గవర్నమెంటు కొన్న రైల్వేల శాలూకు రైల్వేకంపెనీల్ల వాటా ధనమును చెల్లించివేయుటకొరకై ఇండియా గవర్నమెంటు కొంత ద్రవ్యనిధిని ఏర్పాటు చేయదలంచిరి. కనుక 20 కోట్ల రూపాయలు ఇండియా గవర్నమెంటుకు ఋణముకావలెను. ఈ ఋణపత్రములు పేరు 1946 సం॥ ఇండియా డిఫెన్సు ఋణపత్రములు ఈ ఋణపత్రముల మొత్తము 1946 సం॥ నాటికి తీర్చివేయబడును. వడ్డీ సాలుకు నూటికి రూ 3 లు. ఈ ఋణపత్రములు రిజర్వుబ్యాంకులో లభించును.

తమ విధానమునందు గావించిన మార్పువలనే ఇట్టి ఫలితములు లభించెనని చెప్పుటకు వీలులేదు.

20 కంటె తక్కువ విద్యార్థులు గల చిన్న పాఠశాలలకు గ్రాంటులను నిరాకరించుటవలన, చాల గ్రామములకు పాఠశాలా సౌకర్యములు పూర్తిగ తొలగిపోవునని మే మిదివరకు హెచ్చరించి యుంటిమి. ఆ విషయమును ప్రభుత్వమువారి నివేదికలో నీక్రింది వాక్యములయం దంగీకరింపక తప్పినది గాదు. "ఈ మార్పు ఫలితముగ చిన్న గ్రామములకు పాఠశాలలు లభించుట దుస్తరమగుచున్నది. 500 జనాభా గల గ్రామములో పాఠశాలలు గల గ్రామములసంఖ్య తగ్గిపోయెను. చిన్నగ్రామములలోనున్న బాలబాలికలకు విద్యాసౌకర్యము లభించుట చాల కష్టమగుచున్నది." దీనినిబట్టి ప్రభుత్వమువారొసగుచున్న విద్యాసౌకర్యములు పట్టణములకును పెద్దగ్రామములకును మాత్రమే లభించుచున్నవి గాని, చిన్నగ్రామములకు లభించుట లేదని స్పష్టపడుచున్నది. పట్టణములలో అనేక పాఠశాలలుండును. పట్టణప్రజలలో విద్యాభిలాషను ప్రేరేపించుటకు ప్రభుత్వమువారెక్కువ ప్రయత్నింపనక్కరలేదు. కనుక చిన్న గ్రామముల గురించియే ప్రభుత్వమువారు ఎక్కువ శ్రద్ధవహింపవలసియున్నది. అందుచే పెద్ద గ్రామముల సందర్భమున ప్రభుత్వమువారిట్టి సిద్ధాంతముల ననుసరించినను, ప్రతి గ్రామమునకును కనీసమొక్క పాఠశాలనైనను నెలకొల్పుటకు పూనుకొనవలసియున్నది. ఈ రాష్ట్రమున ఒక గ్రామమునకును మరియొక గ్రామమునకును గల దూరములు చాల అధికము. కనుక పొరుగూరునకు గల ప్రాథమిక పాఠశాలకు జని విద్య నభ్యసించుట చాల కష్టము. అందును పది వత్సరాయామైనను నిండని చిన్నపిల్లలను విద్యార్జనకు పొయగు గ్రామములకు పంపుట ఆచరణసాధ్యమగు పనిగాదు. ప్రజ లందరకును ప్రాథమిక విద్యాసౌకర్యముల నేర్పరచుట ప్రభుత్వమువారి ప్రథమ ధర్మములలో నొకటి. కనుక ఇపుడైనను అధికారులు విధానమును మార్పు నడలించి చిన్న గ్రామముల పాఠశాలల నెలకొల్పుకొనుటకీపుమగల ఆటంకముల తొలగించెదరని నమ్మెదము.

ఉద్యోగ నియామకాలు

మద్రాసు, ఏప్రేలు 30:—

శ్రీ జి. సి. సుందరనంనాయుడు రాజమండ్రి మున్సిపల్ హెల్త్ఆఫీసరుగ ఇవాళ నుంచీ మూడువారాలు సెలవు ఇబ్బబడినది సెలవు అనంతరం మళ్లీ అక్కడే ఈయన పనిచేస్తారు.

గవర్నమెంటు అనలిస్టు హెర్బర్టు హూవీ గారు మే 10 నుంచి 41 రోజులు సెలవుపై వెళ్లుచున్నందున వి. సుందరం అయ్యరు వారిస్థానే నియమించబడిరి.

శ్రీ వి. సోమసుందరరావుగారు గుంటూరు రిజర్వు హెల్త్ఆఫీసరుగ కలరా పరిశుభ్రతంతోనే బళ్లారి రిజర్వు ఆఫీసరుగ నియమించబడిరి.

సిలన్‌కు ఇండియా కొత్త ఏజెంటు

శ్రీ కె. ఎం. రాజగోపాల్ (ఐ. సి. ఎస్) కరూరు సబ్ కలెక్టరు సిలన్‌లో ఇండియా గవర్నమెంటు ఏజెంటుగ శ్రీ రాఘవన్ గారి స్థానే నియమించబడనని మా ప్రతినిధికి రూఢిగ తెలియుచున్నది.

హైకోర్టులకు సెలవలు

మద్రాసు హైకోర్టుకు మే 3 తే నుంచి సెలవలు. తిరిగి జూలై 10 తే కోర్టు తెరుస్తారు. మే 4 తే సెలవలకోర్టులో న్యా॥ హార్విట్, న్యా॥ హాపెల్ గారలు హెబియస్ కార్పస్ దరఖాస్తులు విచారిస్తారు. సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు దరఖాస్తుల సెలవుర్పరలసంబంధిగ ప్రభుత్వం తాఖీదు నిచ్చింది.

రష్యాయు. వేసవికాలపు యుద్ధము ఎట్లుప్రారంభమగును?

రష్యనులు జర్మనీలో ప్రవేశించవచ్చును

లండన్, ఏప్రేలు 30:—

రేపు మే దినోత్సవసందర్భమున స్టాలిను వేసవికాలమున రష్యనులనుసరించు యుద్ధ కార్యక్రమమును చూచాయగా ప్రజలకు తెలియజేయవచ్చును.

ఎవరెప్పట విజృంభింతురు?

దక్షిణ రష్యాలో విజృంభించుటకు పరిస్థితులు జర్మనుల కనుకూలముగా నున్నవి. కాకససునుండి పారిపోక అచ్చట క్యూబాన్ టామాన్ ప్రదేశములలో జర్మను లీచలి కాలమున నిలవద్రొక్కుకొనుట, వారి కచ్చటగల బలమునకు నిదర్శనము. క్రిమియాలో చేర్చియుంచిన అపార సైన్యములను క్యూబాన్ మీదుగా వారిప్పుడు కాకససులోనికి నడిపింపవచ్చును.

రాస్తావువై జర్మనులదాడి

టాగన్‌రాగున కుత్తరమున గల ప్రదేశమును జర్మనులు తమ వశమునందుంచుకొనుటచేత మరల రాస్తావును ముట్టడింప గలిగియుందురు.

ఓరెలు ప్రదేశమున గొప్ప జర్మను సైన్యం

ఓరెలు ప్రదేశమున చాలా సేనను శత్రువు కేంద్రీకరించి యున్నాడు. ఓరెలునుండి టూలా మీదుగా మాస్కోపై దెబ్బకొట్టుటకు వీలున్నది. దక్షిణ రష్యాలో క్యూబాన్ రాస్తావు ఓరెలులనుండి శత్రుసంరంభము ప్రారంభమగునని ఎన్నవచ్చును. ఈ ఎత్తులను భగ్నము చేయుటకు రష్యనులు తగిన సన్నాహములు చేసియుంచినటకు సందేహము లేదు. జర్మనుల విజయయాత్రకు అడుగడుగునకు విరోధము కలుగును. ఒక్కొక్క చోటను ఎడతెగకుండ జరుగుయుద్ధములో శత్రువుకు చీకాకు కలుగును. అతనిబలము నాశనమగును.

రష్యను పురోగమనావకాశములు

దక్షిణ రష్యాలో జర్మనులను ముందుకు రానీయకుండ నిలవరించి తరిమివేయుటతో తృప్తిపడక రష్యనులు ఉత్తరరష్యాలో పురోగమనము సాగించుట ఎక్కువ లాభకరము. ఉత్తర రష్యాలో వారిబలమెక్కువగానున్నది. ఇచ్చట ఇల్మెన్ సరస్సుకు దక్షిణమునుండి బయలుదేరి పడమరగా ముందుకుసాగి అటునుండి స్మాలెన్స్కును చుట్టివేయుట సులభము. ఉత్తర రష్యాలో సోవియటుసేన లిప్పుడున్నచోటికి జర్మనీభాగమగు ప్రష్యాకును దూరము 850 మైళ్లుమాత్రమే. 850 మైళ్లు ప్రయాణము చేసి జర్మనీలో ప్రవేశించుట దుర్ఘటకార్యము కాదు. ఇందువల్ల లెనిన్‌గ్రాడు రంగములోని జర్మనుసేనలకు దుర్భరపరిస్థితి ఉదయించును. వాటికి సప్లయిలు పోజాలవు. జర్మనీలో సోవియటుసేన ప్రవేశించినదనగానే జర్మనుల శస్త్రాస్త్రసామగ్రులు క్షీణించగలవు.

క్యూబాన్ ప్రదేశమున సోవియటు ఉద్ధతి

కాకససులో క్యూబాన్ ప్రదేశము మీదుగా టామానులోనికి చొచ్చుకొని పోవుటకై గొప్ప సేనలను మరలనీడు రష్యనులు పంపిరి.

ఇతరరంగములలో ప్రస్తుతము యుద్ధము ఎక్కువగా లేదు. స్మాలెన్స్క్ రంగంలో బియలీకి దక్షిణమున ఒక శత్రుసైనికదళము నాశన మొనరింపబడినది.

జర్మనుల సైనికసన్నాహములు హడావుడిగా కొనసాగుచున్నవి. సోవియటు సైనిక సన్నాహములు రహస్యముగా జరుగుటవల్ల వాటి వివరములు శత్రువుకు తెలియవు. తెలిసికొనుటకు గాను శత్రువు గస్తీ దళములను పంపుచున్నాడు.

కీ॥ శే॥ సిడ్నివెబ్ గారు మృతి

లండను, ఏప్రేలు 30:—

ఫాస్పెల్డుయొక్క మొదటిప్రభువైన బారన్ సిడ్నివెబ్ గారిపత్ని యీవాళ హోం ప్రదేశయరుయందలి లిప్‌హూక్ పట్నమున తీర ఏండ్లపుడు చనిపోయిరి. ఆమె కార్మిక సమస్యలు సోవియటుకమ్యూనిజము లనుగూర్చి గ్రంథాలు రచియించి యుండెను.

బ్రిటిషు అమెరికను పౌరులకు విడుదల

అంకారా, ఏప్రేలు 30:—

తలవని తలంపుగా టర్కీదేశమున దిగినందుకు నిర్బంధింపబడి యుండిన 6 గురు బ్రిటిషు పైమానికులు 16 మంది అమెరికను పైమానికులు విడుదల చేయబడి అంకారానుండి వారు టారస్ ఎక్స్ప్రెసులో కైరోకు బయల్దేరిరి. టర్కీలో నిర్బంధింపబడిన మిత్రదేశాల శత్రుదేశాల పైమానికులను వదిలివేయుటకు టర్కీ ప్రభుత్వంతో ఆయాదేశాలవారు చేసుకొన్న ఒడంబడిక ఫలితముగా వారు వదిలివేయబడిరి.

మార్టినికుగవర్నరుగారు విషిఅనుచరుడు

అందుచే పాతఒడంబడికలు చెల్లవు

కార్డెలు హల్ ప్రకటన

వాషింగుటను, ఏప్రేలు 30:—

మార్టినిక్ హైకమిషనరగు అడ్మిరలు రాబర్టుగారితో జరిగిన చెనుకటి ఒడంబడికలన్నిటిని ఒప్పుకొనట్లు అమెరికా కార్యదర్శి కార్డెల్ హల్ గారు ప్రకటించిరి. హల్ గారు మార్టినికులోని అమెరికను కౌన్సలు జనరలనుకూడా రప్పించివేసిరి. అడ్మిరలు రాబర్టుగారి పైఖరివల్ల ఆతడు హిట్లరు అనుచరుడని దోషబట్టి ఫ్రెంచి ఆంటిలిస్‌తో అమెరికను అధికారులు చెనుక చేసుకొన్న ఒడంబడికలు యికమీదట ఒప్పుకొనుట లేదని హల్ గారు అడ్మిరలు రాబర్టుగారికి వ్రాసిన లేఖలో తెలిపిరి. విషీ ప్రభుత్వాన్ని అమెరికా అంగీకరించకున్నందున అట్టి ప్రభుత్వానికి బాధ్యులగువారితో కూడా అమెరికా ప్రభుత్వ మెట్టి సంబంధం ఉంచుకోదని తెలుపబడెను. అడ్మిరలు రాబర్టుగారు విషీప్రభుత్వం పట్ల అభిమానం జూపిన కారణమున మార్టినిక్ దీవికి ఆహారపదార్థముల సప్లయి యీ సంవత్సరం మార్చినెలలో ఆపివేయబడెను.

మార్టినిక్‌లో ఫ్రెంచి యుద్ధనావలు ఒక సంవత్సరం పూర్వమే నిరాయుధ మొనర్పబడెనని నాకాశాఖాధికారి కలవలు నాక్సుగారీ వాళ్ళ తెలిపిరి.

మార్టినికులో నిరాయుధమొనర్పబడిన ఫ్రెంచియుద్ధనావలలోని కొన్ని అవసరమైన భాగాలు ప్రస్తుతం అమెరికను స్వాధీనంలోగల కసాబ్లాంకాకు పంపబడెనని కూడా కలవలు నాక్సు నుడివెను.

ప్రత్యుత్తరం రాలేదు

పూర్వపు ఒడంబడికలు ఒప్పుకొనట్లు తెలుపుతూ అమెరికను కార్యదర్శి, హల్ గారు అడ్మిరలు రాబర్టుగారికి వ్రాసినలేఖకు యింకా ప్రత్యుత్తరమేమీ రాలేదు. మార్టినిక్ విషయమున యికమీదట ఎట్టిచర్య గైకొనబడునని వేయబడిన ప్రశ్నకు నాక్సుగారు బదులు చెప్పుతూ భవిష్యత్తుగూర్చి తానేమీ చెప్పజాలననిరి. మార్టినిక్ చుట్టూ అమెరికను నావలు పహారా తిరుగకున్నప్పటికి అక్కడి సమాచారములు తెలిసికొనుటకు ఏర్పాటు కలదని నాక్సుగారు చెప్పిరి. మార్టినిక్‌లో యింకా 140000 టన్నుల వర్తకనావ లున్నవా యను ప్రశ్నకు ప్రత్యుత్తరము దెలుపుతూ అచ్చట 6 టాంకర్లు, కొన్ని సామగ్రినావ లున్నవని తెలిపిరి.

బొగ్గుపనివారలకు రూజ్‌వాల్టు అంత్యసందేశ

న్యూయార్కు, ఏ

వెంటనే శనివారం ఉదయలోచేరాలని బొగ్గుగనుల పనివెల్టు అధ్యక్షుడు అంత్యసందేశ నప్పటికీ ఇండియానా కొంటిలో కులు సమ్మెసాగించుటకే నిశ్చ ఇతర కొంటిలలోకూడా కార్మిక అభిప్రాయంతో నున్నట్లు తెలుస్తు తగాదా పరిష్కారం చేయుట కార్మికబోర్డు యత్నిస్తున్నట్లు వారు సమ్మె పూనరాదని కోరినప్ బొగ్గు పనివారుకూడా సుమారు నుంది సమ్మెలోనుండే 4½ లక్షమను బొగ్గుపరిశ్రమ కార్మికులతో టానికే సంసిద్ధముగా నున్నట్లు తెలుచున్నది.

ఆస్ట్రేలియాపై ప్రబల జలాంతర్గామిదాడి

పైరృతిపసిఫిక్కు, మే

పైరృతిపసిఫిక్కులోని మిత్రవయుద్ధ కార్యాలయము ఈక్రిందిరీతి టించెను:—

ఆస్ట్రేలియా తూర్పువైపున జలాంతర్గామి దాడిని జపానువాళించిరి. వివరములు తెలియవు.

జోర్హాటులో వివరా హెచ్చరిక

జోర్హా

అస్సాములోని దున్న జోర్హాటుమీ ములు వేడుదయన కన్పించెను. అమెరి ఆకాశ విమానవ కొంతసేపు అం చేయబడెను. తిరిగివచ్చెను. బర్మా సరిహ ములో అస్సా

ఇంఫాల్

శత్

ఏప్రేలు 21 ఫాలు మీదకు నప్పుడు ఆదివి సులచే 2 శత్రు వి.

రిత్తు-దేని ఏ కారణంవల్లగాని విరిచిపోయిన ఋతుస్రావాన్ని 6 గంటలలో తిరిగి చేకూరుస్తుంది రూ. 2/- వంతానపోకుండా—"ఉదయిని" నిరపాయకరమైనది కార్యసిద్ధపోవడానికి రూ 3/8. తాత్కాలికం రూ 2/- వి. పి. అ. 11 అదనం. బాబులు ఇంక్లీసులో వ్రాయుండి విజేతాలవర్తకులు వి. పి. ద్వారా పంపవలెను.
Kaviraj S. K. Chakravorty, F D S (M. A) Sirajganj, Bengal.

ఉచిత పథకము
నెలకు రూ. 77 గణించుకోండి
నెలకు రూ. 7½/- లు గణించుకోవాలి కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 రకాలుగల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీ నగలు, ఒకజత వెనిషియన్, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు కాంపిలుగా పంపబడును. ఉచితం:—ఆపరణాలు, ఫిజర్వేటివులు గల శ్యాంపిలాను ఉచితం. నేరే వ్రాయండి. A(2-85)
THE ALLIED TRADERS,
(A. P.) P. B. 261, Lahore.

ఆతంకనిగ్రహ మాత్రలు
సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దమునకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, వాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు. ఆనందఫార్మసీ, మచిలీ వి. ఎన్. శర్మ, బం

నెల

ఆయుర్వేదం
ఆర్. ఎ.
బంబాయి నగరంలో నుద్దేశముతో కంపెనీ వాటాదారులలో ఒకరు నోటీసు యిచ్చియున్నారు.
ది విశాఖపట్నం సుగర్సు అండ్ కెమికల్సు లిమిటెడునకు గాను,
కాంతిలాల్ వసంతలాల్ అండ్ కంపెనీ లిమిటెడునకు గాను.
ఆర్. యస్. పటేలు,
జనరల్ మేనేజరు, మేనేజింగు ఏజంట్సు.

జ్యోతిషము

ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీనీళ్లకవరుసహా పంపుటకు రు 1/8/- సంవత్సర ఫలితం సెలవారీ రు 1/12/-.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
విజయ సింధూరము
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

సిఫిలినో

ఎటువంటి మేహవ్యాధికైనను తప్పక పని చేయును. అది చెడురక్తాన్ని శుద్ధపరచి జీర్ణశక్తిని పుట్టించును ఖరీదు రు. 2-4-0 పి. 0-12-0.

విగోరాల్

కోల్పోయిన జీవశక్తి, జ్ఞాపకశక్తి, బలాన్ని చేకూరుస్తుంది ఇంద్రియ స్కలనాన్ని నిలిపివేస్తుంది ఖరీదు రు 2-10-0 వి. పి అణాలు 12.
HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGUNJ BENGAL.

రు 250 లు బహుమతి

మీ భార్యగాని, భర్తగాని యెంత కఠిన హృదయులైనను, యీకవచం వాడిన, మీపట్ల మారిపోగురు. దీనిని ధరించినవారికి, దుష్ట గ్రహాల ప్రాబల్యంపోయి అన్నివిధాలయిన జబ్బులు, ఆపాయాలు, తప్పిపోయి, భాగ్యం పరీక్షల్లోన, వ్యాజ్యాలలోను, సర్వీసులోను, లాటరీలోను జయం చేకూరుతుంది. అంతేగాక శత్రువులభయం వుండదు. సంతాన ప్రాప్తి కలుగుతుంది. ఒక రాగికవచం వెల రు. 1, 1-4-0 3 ఒకేసారి కొంటే రు. 3. వండిపరు. 1-15-0, బంగారుది రు. 3-12-0 నెం. 5 స్పెషల్ రు. 5, పోస్టేజి అధికం.
మరా:—అది పని నెరవేర్చకపోయిన ఖరీదు వాపసుచేయబడును. ఇవి బూటకమని ఋజువు చేయువారికి రు 2500 లు బహుమతి. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

బహిష్టు—వీలాయంవల్లనైనా, నెలలుతరబడి గానిలుచిపోయినచో 'కుమారి' (రిజిష్టరు) గ్యారంటీగా, ఎటువంటివైనా, యుపయోగంగా ఋతుస్రావమును చేకార్చును. సంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M A.)
Tollygunge, Calcutta. *Stockists*-HARRY & SON, 93, China Bazar Road, Madras.

ALL INDIA DIRECTORY
(IN ENGLISH)
A necessity for every ambitious dealer. Invaluable guide for trade with every Province and state of India. Contents. Addresses of 5 000 wholesale traders, manufacturers and produce of Principal towns, Markets for raw and manufactured goods, Notable trade centres. Advisory department profitable arts crafts. Papers & periodicals and valuable informations on many other useful subjects. PP 340 Rs. 2/12/-
COMMERCIAL SYNDICATE,
Chowk Mati (8) Lahore.
7 (2-79)

తప్పించండి—
అంతశ్శుచికి
ఆండ్రూస్
మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.



ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ఆరోగ్యకర పానీయం—యలవర్ధక విరేచనకారి

యుద్ధపరిస్థితులకున ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరకకపోవడం శోచనీయమైనవిషయం. అంతర్జాతీయపరిస్థితులు చక్కపడ్డ వెంటనే అది దొరుకుతుంది.

అసమానమైన
రేడియం
ఎమరి

రేడియం ఎమరి
తగిన గ్రేడెడ్
గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును. ఇవి రైసుమిల్లులు, పిండిమిల్లు, ఎమరీ పేపరు, ఎమరీగుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. సోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్సు,
మైసూరుబ్యాంక్ బిల్డింగు అవిన్యూరోడ్డు
బెంగుళూరుసిటీ.
దినుసులపోట గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను
(మద్రాస్) లిమిటెడ్,
బెజవాడ.

దగ్గు
ఉబ్బసము
ఆయాసము మరియు
శ్లేష్మలమైనశ్వాసకోశవ్యాధుల
మీదను

అమోఘముగా
పనిచేయును
కాశ్మీర్
అన్నిచోట్లదొరకును
హోల్సేలు ఏజంట్లు: ఈశ్వరి ఫార్మసీ,
బా. బా. 127, మద్రాసు

స్థానిక వార్తలు

రాకపోకలు

మదరాసు, మే 1:—

ప్రధానన్యాయమూర్తి సర్ లయనల్ లీచ్, న్యా॥ కే. ఏ. ఒయర్సుగార్లు నిన్న రాత్రి ఈడకమండలమునకు సివిలు సర్వీసుల డిప్యూటీకమిషనరు రా॥ బి॥ యస్. జి. గ్రజ్‌గారు గుంతకల్లునుండి వెళ్లిరి.

పెషిషీ సమాచారానికి ప్రతినిధిగావెళ్లిన రా॥ బి॥ యస్ శివరాజు గారు నిన్నరాత్రి బొంబాయి ఎక్స్‌ప్రెసులో చెన్నపురికి విచ్చేసిరి. వారికి స్టేషనులో స్వాగతమీయబడెను.

శ్రీ కే. భాష్యంగారి సతి నిన్న ఉదయం జెయిలులో బబ్బుగానున్నట్లు తెలుపబడిన ఆమెభర్త శ్రీ కే. భాష్యంగారిని చూచేందుకు వేలూరుకు వెళ్లిరి.

కొత్త పోస్టుమాస్టరు జనరలు

డబ్ల్యూ. పి. మూర్లీ గారి స్థానే కొత్త పోస్టుమాస్టరు జనరలుగా నియమింపబడిన శ్రీ॥ బి॥ ఫెయిజుర్ రహమాన్ గారు కలకత్తానుండి నిన్న సాయంత్రం చెన్నపురికి వచ్చిరి.

మదరాసు సెనేటు ఎన్నిక

శ్రీ యం. రామోపనాయుడు, శ్రీ టి. ఆర్. కోదండరామ మొదల్యారుగార్లు కార్పొరేషను నుండి మదరాసు యూనివర్సిటీ సెనేటుకు ఎన్నుకోబడిరి. తపాలాద్వారా ఓట్లు అందజేయబడెను. మేయరు రా॥ బి॥ శ్రీ సి. తౌడులింగ మొదల్యారుగారు నిన్న సాయంత్రం ఓట్ల లెక్కించి పైవారు ఎన్నుకోబడిరని ప్రకటించిరి. శ్రీ దాశెట్టి చంద్రనాయుడుగారికి 36 శ్రీ టి. ఆర్. కోదండరామ మొదల్యారుగారికి 35 శ్రీ టి. వెంగయ్యరాయనగారికి 31 శ్రీ ఫకీరుస్వామిగారికి 12 ఓట్లు లభించెను. ఒక ఓటు రద్దయ్యెను.

ఆంధ్రవిజ్ఞానసమితి

సమితి యూజమాన్యమున 2 వ తేదీ ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు రాయపేటలో సమితిభవనమున "లలితకళలు, జ్యోతికశాస్త్రము" అను విషయమున కూర్చి శ్రీయుత సి. ఆదిశేషులునాయుడుగారు (రిటైర్డు పచ్చయ్యప్పకళాశాల ప్రిన్సిపాల్‌గారు) ఉపన్యసించెదరు.

తోళ్లవస్తువుల సప్లయి

ప్రభుత్వానికి కావలసిన తోలువస్తువుల సప్లయికి చెన్నరాష్ట్రంలోనే ఆర్డరు ఇవ్వవలసిందిగ సప్లయిశాఖను దక్షిణభారత వాణిజ్య సంఘమువారు సప్లయిడిపార్టుమెంటును విన్నవించేశారు. దానిపై 2½ కోట్ల రూపాయలు విలువగల వస్తువులకు గంట్రోలరు ఆర్డరు ఇవ్వసిద్ధముగానే వున్నామనియు, అయితే ఇంతకాలము నాట్లవలె మాత్రమే ఆర్డర్లు ఇచ్చినారనియు ఇంగుకు కావలసిన సరుకు పూర్తిఅగుటకు తగిన సరంజామా తక్కువగుటయే కారణమనియు, పరిస్థితులు బాగుపడిన వెంటనే తిరిగి తగినన్ని ఆర్డర్లు ఇవ్వబడుననియు ప్రభుత్వమువారు వాణిజ్య సంఘమునకు తెలిపిరి.

విద్యుచ్ఛక్తిసప్లయిపై సర్ ఛార్జి

మదరాసు ప్రభుత్వ ప్రకటన:—

విద్యుచ్ఛక్తిసప్లయి కంపెనీగారల్లో ఎ ఆగ్. పి పనులకుగాను ప్రభుత్వం చేసు ఖర్చు పెట్టినది. ఆలోటును భర్తీచేయుటకు పెద్ద పరిశ్రమ దారులపై విద్యుచ్ఛక్తి ఖర్చు బిల్లులలో 6½% చొప్పున సర్ఛార్జిపన్ను రెండేండ్లపాటు వసూలుచేయబడును. ఒక ఏడాది అయ్యాక ఈఏర్పాటునిమర్శ చేస్తారు. ఇది ఎస్టేట్లకు, ఎక్కువవిద్యుచ్ఛక్తివాడబడే రైల్వేసంస్థలకు వర్తించును.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 1:—		1-0 నం
పవరను 1-కి	(టోకు ధర)	67-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	67-8-0
పెట్లా బంగారు	(తులం)	93-0-0
గోల్డు మూసా తులము 1 కి		92-0-0
సీమ వెండి తులము 100-కి	(కడి)	132-8-0
వెండి తులం	1-కి	1-6-0

గొప్పరకం గడియారాలు

5 సంవత్సరాల గ్యారంటీ. క్రోమియం కేసు చేతిగడియారము రూ 15-8-0 గోల్డెన్ రూ 16-8-0 స్త్రీల వైజు రూ 18/- రోల్డుగోల్డు రూ 20/- రెక్టాంగ్యులర్ రూ 25/- 4 డాయల్సుగల రోల్డుగోల్డు 10 సంవత్సరాల గ్యారంటీ. రూ 27/- ప్రత్యేకమైనది రూ 30/- పోస్టేజి అణాలు 10/- ప్రత్యేకం ఏ రెంటికి గాని ఆర్డరుయిచ్చినవారికి ఉచితం.
H. DAVID & CO. P.B 11424, CALCUTTA.

"ఆ—ఛ్"
పిల్లల కడుపులో బల్లవ్యాధి

రాయలసీమకరువు నివారణదినం

మే 10 వ తేది జరుపవలెనని రాష్ట్రరైతుసంఘం విజ్ఞప్తి

బెజవాడ, ఏప్రిలు 30:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూరి ప్రసాదరావుగారు బెజవాడనుండి ఈ క్రింది విజ్ఞప్తిని చేస్తున్నారు:—

రాయలసీమలో కరువు తీవ్రరూపం దాల్చింది. కరువు బాధితులకు సహాయంచేయుటం ఆంధ్రమహాజనుల అందరి బాధ్యతయై యున్నది. రాయలసీమకరువు నివారణకై అందోళనచేయుటకూ, కరువువిధిని వసూలు చేయుటకూ ది 10-5-43 న కరువు నివారణ దినముగ జరుపుటకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం నిశ్చయించింది. ఆరోజున రైతుసంఘ కార్యకర్తలు, యితర ప్రజాసంస్థల సహాయంతోను కరువువిధిని వసూలుచేయాలి. డబ్బు, ధాన్యం, ఆవులు, బట్టలుమందులు, పాలడిబ్బాలు నూనెలు వగైరా జీవితావసర వస్తువులను వసూలుచేసి రాష్ట్రరైతుసంఘం ఆఫీసుకు పంపాలి. వీలైనన్నోట్ల బహిరంగ సభలు జరిపి కరువునివారణ పైన యివ్వబడ్డ సూచనలను అమలుజరపాలని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలి. వాటి కాపీలను జిల్లాసంఘాలకు పంపాలి.

ఈ ఒక్కరోజునే ఆగక ప్రతిదినం పోయిన చోట్లల్లా కరువునివారణ నిధికి వసూలుచేస్తూవుండాలి. ఉదారులగు ఆంధ్రులెల్లరూ కరువునిధికి విరివిగా విరాళాలివ్వాలని రాయలసీమ ప్రజలకు సహాయం చేయాలని కోరుతున్నాను. విరాళాలను, చెరుకూరి నరపతిరావు, ఆఫీసు మానేజరు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం బెజవాడకు పంపగోర్తాను.

పత్తికొండలో వడగండ్ల వాన

పత్తికొండ, ఏప్రిలు 30:—

27 తేదీ సాయంత్రం 6 గంటలకు వర్షం ప్రారంభమయ్యెను. సుమారు అరగంటకాలం కురిసెను. మృత్యులు పైజు మొదలు సన్న నిమ్మకాయ పైజువరకు వడగండ్లుపడెను. రోడు, సందులు, మిద్దెలు వేసిలేకుండా పరచినట్లు పడెను. పిల్లలు, పెద్దలు బహుసంతోషమున వడగండ్లు తినబడేగాక దోసిళ్ళకొలది యింట్లోని పాత్రలయందు తీసిపెట్టిరి. ఈవర్షము పత్తికొండకు నలువైపుల అర్ధమైలువరకు కురిసినదిగ తెక్కడెను యిట్టి వడగండ్ల వాన లేదు.

దీనివల్ల ఈతిబాధలు గల్గునని కొందరు యూహించిరి. మరికొందరు మేషసంక్రమణములో ఈవర్షము వచ్చుటయు, భరణికార్తి ప్రవేశమగుటయు జూడ దేశము సుభిక్షములపంట పండుననియు అనగా ప్రతి రైతుకు ధనమపారముగా చేకూరుననియు పంటలు పండునని తలచుచున్నారు.

All భరణియందున వర్షంబు కురిసెనేని
ధరణిపండును ప్రజలెల్ల ధనము గల్గి.

అను రెట్టమతశాస్త్రానుసారము-ప్రపంచమెల్ల పాడిపంటలుండి గోళము సౌఖ్యముగ నుండునని పూర్వుల అభిప్రాయమైయున్నది.
(స్వ. వి.)

తిరుపతి నగరపారిశుధ్యమునకు దేవస్థానం బాధ్యత

తిరుపతి, ఏప్రిల్ 28:—

నిన్నటిదినము తిరుపతిపురపాలకసంఘ సమావేశము, ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్ మజీద్ గారి అధ్యక్షతక్రింద జరిగెను. అందులో తిరుపతిలో ఆరోగ్యవసతులకు గాను జనరల్ రెవిన్యూనుండి నూటికి 80 రూపాయిలు పైఖర్చు పెట్టినయెడల, ఆ అధికపైకమును దేవస్థానమువారు యివ్వవలసినదిగా చేయునట్లు గవర్నమెంటువారికి కోరుచు మొక తీర్మానమును గావించిరి.

తిరుపతి పుర ఆరోగ్యమును గమనించుట దేవస్థానపు నకుకూడ బాధ్యతయున్నదిగనా వారు కూడ ఆరోగ్యవసతులకు గాను తమ వంతును యివ్వవలసినదిగా తిరుపతి పురపాలక సంఘమువారు కోరియుండిరి. గవర్నమెంటువారు మునిసిపాలిటీ జనరల్ రెవిన్యూనుండి నూటికి 80 రూ॥ పైఖర్చు పెట్టినయెడల, ఆ అధికఖర్చులో సగము దేవస్థానమువారు యివ్వవచ్చునని సూచించియుండిరి. (స్వ. వి.)

సూళ్లూరుపేటవద్ద హత్య

సూళ్లూరుపేట, ఏప్రిలు 28:—

26-4-43 తేదీ ఉదయం సూళ్లూరుపేట పట్టణసమీపమునందు నున్న వేలికాడు గ్రామములో పెండ్లి అయిన రెండు అను 20 సంవత్సరాల మాలయువతి కత్తితో పొడిపబడినట్లును, ఆమె చనిపోయినట్లును తెలిసి సూళ్లూరుపేట పోలీసువారు ఆ రాత్రియే ఆ గ్రామమునకు పోయిరి. పోలీసువారు సంగతిమీద పగబాకి వీరస్వామి అను 20 సంవత్సరాల మాలయువకుని అరెస్టు చేసి సూళ్లూరుపేటకు తీసికొనివచ్చి సబ్ జైలులకు రిమాండు నందుంచిరి. శవమును పోస్టుమార్టం పరీక్షకు నెల్లూరు పట్టణ హాస్పిటలికి నిన్న నే తెచ్చారు. పోలీసువారు యింకను విచారణలు జరుపుచున్నారు. (స్వ. వి.)

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులను మొట్టమొదట చికిత్సకనిపెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.



టి. సి. యన్. గోల్డెన్ మెటల్
సినిలోలోకులు
జత 1 కి రు 3/- 12 జతలవరకు వి. పి. బార్జి 10 అ.
టి. సి. నాగలింగప్ప అండ్ కంపెని,
280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు—శ్రీ॥ యస్ తిమ్మప్పశెట్టిగారు,
గోపువారి బిల్డింగ్సు, బెజవాడ

ఈ అద్భుతమైన ద్రవఔషధాన్ని
మీ
చర్మ
వ్యాధులకు
వాడి చూడండి

మీ కెమిస్టులవద్దను బజారులో దొరకును.
D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

ప్రాణయుద్ధ
క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.
మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్‌వే మదరాసు

గమనింపుడు!
మేము దినుసువారిని సరఫరా చేయుదులము. ధరలు కోరినవారికి తెలుపుదుము:
మెటల్సు: అన్నిసైజుల ఇత్తడి, రాగి, సీసం, తుత్తునాగం రేకులు, ట్యూబులు, దిమ్మలు, తీగెలు, సుక్కలు.
ఇనపసామానులు! కట్టెపెట్టు తేలిక అంగిళ్లు, ప్లేటులు, గొడుగులు, గేటులు, బోల్టులు, నట్టులు, రివెట్లు, రంపాలు, అకురాళ్లు వగైరాలు దొరకును.
వివరాలకు:— **మద్రాసు మెటల్స్ మార్టు,**
ఫోన్: 8110 : : 1/82, మింట్ స్ట్రీట్, మద్రాసు. Grams : 'Metalsmart'
బాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
"ఇండియాలో గొప్ప వారసత్వ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము—1911 డిసెంబరు)
అమ్మతిలేనివడిన మూలధనం రు 3,50,00,000 | వెలికిచిన మూలధనం రు 1,68,13,200
దండ చేసిన మూలధనం రు 3,36,26,400 | జరుగు నిధిపర నందులు రు 1,48,32,000
ది 31-12-42 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 59,65,34,300
హెడ్డాఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
ఇండియాలో అంతటా 140 బ్రాంచీలు, లేఖీసులు ఏజన్సీలు. మానేజింగు డైరెక్టరు సర్ హెచ్. పి. మోదీ, సి. ఐ. ఇ. (డైరెక్టర్) హరిదాస్ మధుసూదనదాస్‌గారు, ఆనరేరీ సెక్రటరీ, దినకర్ తి కోయాజీగారు, జనరల్ మానేజరు, కుర్‌మొహమ్మద్ ఎం. ఓ. కోయాజీగారు, బ్రాంచి మానేజరు, ఎరంపి ముల్‌రాజ్ ఘాటుగారు, సర్ ఆర్. కే. దలాల్, కె. టి., చార్టర్డు అకౌంటెంటు లండన్ ఏజంట్లు—మెసర్సు. లాయిడ్స్ బ్యాంకు లిమిటెడ్, మెసర్సు. గ్రిండ్లేస్ బ్యాంకు లిమిటెడ్ న్యూయార్కు ఏజంట్లు—ది గ్యారంటీ ట్రస్టు కంపెనీ ఆఫ్ న్యూయార్కు.
అన్నిరకములగు బ్యాంకు వ్యాపారములు చేయబడును. సిరస్తా సౌకర్యము
దక్షిణ యిండియాలోని బ్రాంచీలు—బళారి, అల్లెప్పి, బెంగుళూరు, బెజవాడ, కాలికట్, కొయంబత్తూరు, ఈరోడ్ (వ్రాతాచలం), ఎర్నాకులం, గుంటూరు, కోయిల్‌పట్టి, కిర్నూలు, మధురై, మంగళూరు, మదరాసు, నంద్యాల, నెల్లూరు, నిడుదవోలు, పాలకొల్లు, పాలెం, పుదుకోట, రాజమండ్రి, రాజాంగారు, రాజాపాళెం, రాజమండ్రి, రాజాంగారు, రాజాపాళెం, రాజమండ్రి, రాజాంగారు, రాజాపాళెం

సురాజిమల్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

కలరు కుంకము

సంస్థాపకులు:— [illegible]

లక్ష్మీస్థాపకులు — [illegible] ఆదివారం [illegible] ఆదివారం [illegible] ఆదివారం [illegible]

సరస్వతి:— [illegible]

లక్ష్మీస్థాపకులు:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

పాత్రుడుగారి బాలసంజీవిని

లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.

డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,

నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీట్, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

విక్టోరియా

డిస్ యింటి గ్రేటర్లు

వినరటానికి, పిండిచేయటానికి



విక్టోరియా డిస్ యింటి గ్రేటరు బరువైన పోత యినుముతో తయారుచేయబడినది. [illegible] పొట్టు నుండ్రని నూనె చేరింగులలో తిరుగు మట్టి స్టీల్ బీటర్లు అమర్చ [illegible] డిస్కుతో [illegible] పిండిచేయును. యీ బీటర్లు మార్చుటకు వీలగును. సైజులలో కొరకును 12 అంగుళాలు, 17 అం॥ 18 అం॥ 22 అం॥ 30 అం॥ [illegible], తితర ఆన్నిరకాల పంపులు, యినపసామానుల తయారుకు, సంబంధించిన సరఫరాల భోగట్టాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మెసర్స్. పి. నటేశ మొదలియారు

59, బ్రాడ్వే, ఫోన్: 2224, స్థాపితం 1914, మద్రాసు

ఫౌండరీ: నటరాజ ఇంజనీరింగు వర్క్సు అండ్ కంపెనీ మెంటు ఫ్యాక్టరీ, 16 & 17, [illegible] వీధి, కొంపిలోపు, మద్రాసు. టెలిఫోన్: 3380

మెషినరీ బ్రాంచి ఆఫీసు: 17, ఎర్రబాలు చెట్టి వీధి, మద్రాసు. టెలిఫోన్: 3245

మీకు యిష్టమైన బిస్కట్టు



ఒక విన్నపము

కార్స్ ఆఫ్ కార్లిసిల్ వారి పేరొందిన బిస్కట్లు, కార్స్ టేబుల్ వాటర్ బిస్కట్లతో సహా ఇపుడు దొరకక పోవుటకుగల కారణమును తెలియపరచదలచుచున్నాము. [illegible] పని చేయుచున్నాము. [illegible] బిస్కట్లను చేయుచున్నాము. కాని మెరుగు యుద్ధ సైనికులకు [illegible] ప్రేమతో [illegible] పని చేయుచున్నాము.

[illegible] మీకు పరిస్థితులు కనుపించు [illegible]

CARR'S TABLE WATER BISCUITS

[illegible] కనులకు, [illegible] నుండును, [illegible] నుండును, రుచిగా నుండును.

MADE ONLY BY Carr's of Carlisle ENGLAND

(E) C556

పాకిస్థానువలలో పడవద్దు

కాంగ్రెసునాయకులకు సావర్కరు హెచ్చరిక

బొంబాయి, ఏప్రిల్ 30:—

ముస్లిమ్‌లీగు సమావేశములో జిన్నాగారు సంధించిన అధ్యక్షోపన్యాసమును విమర్శించుచు హిందూమహాసభాధ్యక్షుడగు శ్రీ వి. డి. సవర్కారుగారు క్రింద ప్రకటన గావించుచున్నారు:—

ఇప్పటికైనను కాంగ్రెసునందలి హిందూ సోదరులు ముస్లిమ్‌లీగు రెచ్చిపోట్టిపోగ్రహించెదరని ఆశించుచున్నాను. స్వరాజ్య శిలాపాత ఉద్యమసమయమున హిందువులకును, మహమ్మదీయులకును ఏర్పడిన కృత్రిమ ఐకమత్యమువల్ల స్వరాజ్యము రాకపోగా, హిందువులకు మహమ్మదీయపరిపాలన మనుక్రొత్త 'ఆఫత్' లభించెను.

ఈవిధముగానే స్వరాజ్య-పాకిస్థాను ఉద్యమమునకై కాంగ్రెస్ వారును లీగువారును ఏకమగుచో స్వరాజ్యము రాకపోగా, పాకిస్థాను యేర్పడుట సంభవించును. కాంగ్రెసు హిందూసంస్థ కాదని ఋజువు చేయుటకును, ఎండమావులలో నీరు కనుగొనుట యెంత అసాధ్యమో అంత అసాధ్యమగు హిందూమహమ్మదీయ సఖ్యత నేర్పరుచు ఆశతోను చెరసాలలలోను, వెలుపలను వున్న కాంగ్రెసు వారులలో సత్యధిక సంఖ్యాకులు ప్రయత్నించుచున్నారు. ఈ ప్రయత్నాలు ఫలితముగ మనమాతృదేశము, మనపవిత్రభూమి రెండుగా చీలిపోయినను లెక్కచేయక, పాకిస్థాను వలలోపడి పడవచ్చునని యిందు మూలకముగా హిందూసంఘటనవాదులను హెచ్చరించుచున్నాను. కాంగ్రెస్‌వారును లీగువారును కలియకుండ మాటుటయు భారతదేశమునొక్క ఐకమత్యమునకును స్వాతంత్ర్యమునకును ప్రతికూలముగా పనిచేయుచున్న వారిదుర్గుణములను వమ్ముచేయుటయు హిందూ సంఘటనవాదులకర్తవ్యమైయుండును.

(అ. ప్రె)

జిన్నాకుఖాన్‌సాహెబుసవాల్

పిషావరు, ఏప్రెలు 30:—

'జిన్నాగారు సరిహద్దు రాష్ట్రమునకు వచ్చి, ఈ రాష్ట్రములో ప్రజలకు ముస్లిమ్ లీగువారు ఎక్కువ యిష్టులో, ఎజ్జాలాక్కా లవారు ఎక్కువ యిష్టులో స్వయముగా చూడవలెనని హృదయపూర్వకముగా ఆహ్వానించుచున్నాను' అని నిన్న రాత్రి పిషావరు నగరము నందు జరిగిన ఎజ్జాలాక్కాలవారి సభలో మాజీ ప్రధాని డా॥ ఖాన్‌సాహెబుగారు చెప్పిరి.

ఉచిత సలహా

ఎందుకు విచారము?

శీఘ్రయాత్రలో విచారాలను, కష్టాను, అపజయాలను, అదుర్దా, దురదృష్టాలను జయించి, ఆరోగ్యం, భాగ్యం, సుఖము, ప్రేమ మొదలయినవి అనుభవించదలచిన నాకు వ్రాసుకోండి. దానికి విరుగుడు ఉచితంగా చెప్పుతాను. A (2 82)

SHRI KUMAR SWAMI
Post Box No. 233. LAHORE.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ సవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రలిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీరు తిన్న ఆహారము తీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై శిరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

ఫలమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు తపపరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రవాహమునకు అద్భుతముగా పనిచేయును. యేరుపు పాట్టేటి మీద కార్టర్సు లిటిల్ లీవర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండులను వాడకుడు.

CARTER 37

స్వాతంత్ర్యమునకై ఏకము కావలెను

పంజాబురాష్ట్రహిందూసభలో డా॥ ముఖర్జీ ఉద్బోధము

లయల్‌పూరు, మే 1:—

నేడిచ్చటజరిగిన పంజాబు రాష్ట్రీయ హిందూమహాసభలో నధ్యక్షోపన్యాసమొసంగుచు డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారిట్లు నెప్పిరి:—

ప్రపంచమునంతటిని ఆవరించిన విషమావస్థలో యిప్పుడు మనము చిక్కుకొనియున్నాము. నిస్సారమైపోవుచున్న సామ్రాజ్య తత్వమునకు అనుకూలురగు వారేమి చెప్పినను 150సంవత్సరములనుండి సాగుచున్న ద్రవ్యాపహరణ పద్ధతి యుద్ధానంతర మేర్పడు ప్రపంచములో సహింపబడదు. సాంఘిక పునర్నిర్మాణమను మహాకార్యమును యికముందు మనము నిర్వహింపవలసియున్నది. ఇందువల్ల జనసామాన్యమునకు ప్రబోధము, తద్వారా రాజకీయ ఐక్యముకలుగును. ఐకమత్య సందేశమును, మన సంస్థను బలపరుచుకొనవలెనను సందేశమును ప్రతిపల్లెకు, ప్రతిపట్టణమునకు మనము గొంపోవలెను. తమ హక్కులను కాపాడుటకు బలీయమగు సంస్థయున్నదను నమ్మకము ప్రతి హైందవునికి కలుగవలెను.

బ్రిటిషు ప్రభుత్వ వైఖరి

ప్రపంచములో అధర్మ పరిపాలనము లేకుండచేయుటయే మిత్రమండలివారి ఉద్దేశ్యమైనచో మహత్తరమైన ఈ సిద్ధాంతమును భారతదేశమునకు వర్తింపజేయవలెనని మిత్రమండలివారిని, ముఖ్యముగా భారతదేశమును పరిపాలించుచున్న వారిని మన మడుగదగియున్నది. యుద్ధ నిర్వహణ కవసరమగు తాత్కాలిక యేర్పాటులకు లోబడి భారతదేశమునకు స్వాతంత్ర్య ప్రతిపత్తి చేకూరుచో సమస్యా పరిష్కార మార్గములు సంపూర్ణముగా మారిపోవును. అధికారమును మన హస్తగతము చేయు ఉద్దేశ్యము పాలకులకు లేదని అనుభవమువల్ల తెలిసినది. చేసిన వాగ్దానాలు పాటింపకుండుట, మిత్రభేదవిధానము, మనహోయింపులకు రక్షణలకు ప్రాముఖ్యమొసగి రాజ్యాంగ నిర్మాణమును నేతిరకాయ వంటిదిగ చేయుట బ్రిటను ఇండియా పరస్పర సంబంధాల చరిత్రయని చెప్పవచ్చును. ఈ కారణంకల్ల యిప్పుడు కేవలం మంచిమాటలతో భారతీయుల విశ్వాసం బ్రిటిషువారు పొందగలగుట కేవలము అసంభవము.

ఏకత్వమునకు భంగము కలుగకూడదు

భారతదేశమును విభజించుట అనర్థదాయకమని యిదివరకే మనము ప్రకటించితిమి. దేశవిభజనమువల్ల స్థిరమైన మతసఖ్యతగాని, అన్యోన్యతగాని యేర్పడదు. ఆర్థికముగాను, రాజకీయముగాను ఆ దేశమునకు అనర్థదాయకము. అచ్చటచ్చట కొన్ని భేదములున్నను భారతదేశస్థుల విజ్ఞానము నందును, ధృక్పథమునందును, ఆశయముల యందును, ఏకత్వము కానవచ్చుచున్నది. ఆర్థికముగా గూడ భారతదేశప్రజలు ఒకటియై బాధారపడవలసి యున్నది. ఈ ఏకత్వమును మనము చెడనివ్వరాదు. అవసరమైనచో రాష్ట్రములకు సంపూర్ణ స్వాతంత్ర్యమొసంగవచ్చును. ఆయా రాష్ట్రములు యందలి మహమ్మదీయులు తమవిజ్ఞానమును, తమ ఆర్థికస్థితిని బాగుపరుచుకొనెదరు గాక! మైనారిటీలకుండు పొరగత్వమాక్కు లన్నియు వారికుండును. కాని భారతదేశమున కంతటికి బలీయమగు ప్రజాప్రతినిధి ప్రభుత్వ మొకటి యుండవలెను. ఈ ప్రభుత్వము భారతీయు లందరి క్షేమమునకు బాధ్యత వహింపవలెను. ఈ ప్రభుత్వము నందలి ముఖ్యశాఖలన్నియు భారతీయులందరి క్షేమమునకు గాను పరిపాలింపబడవలెను.

అన్నిసంస్థలు ఏకంకావలెను

కాంగ్రెసు, లీగు, హిందూమహాసభ తమ తమ ప్రత్యేకాశయములకు భంగములేకుండ ప్రస్తుత అపాయసమయమున మాతృభూమి క్షేమమునకు ఏకత్వమునకు కలసి పనిచేయుచో, యుద్ధము పూర్తియగుటకు పూర్వమును, రాజ్యాంగవిధాననిర్మాణమునకుపూర్వమును, ఏకమయ్యెదమని అందరు ప్రకటనచేయుచో, భారత సమస్య సులభముగా పరిష్కారమగును. నూతన రాజ్యాంగ విధాన మేర్పడుచుట కిది తోడ్పడును. భారతి రాజ్యాంగ విధానములో అందరి హక్కులు, మెజారిటీ సంఘమైనను సరే, మైనారిటీ సంఘమైనను సరే, అందరి మత ధార్మిక హక్కులు సంపూర్ణముగా రక్షింపబడునని మన మెన్నిసారులో చాటినాము. గావించి యుంటిమి. మెజారిటీ సంఘమగు మనము ప్రత్యేక రాజకీయ హక్కులు కోరము. అందరితో బాటు సమాన పౌరసత్వ హక్కులతో సంతృప్తి నొందెదము.

లయల్‌పూరు, ఏప్రెల్ 30:—

పంజాబు హిందూమహాసభ జరుగుచున్న ఫైసాల్ నగరములో చాలామంది యువకులు పతాకా వందనోత్సవము సహించుటకు కార్యదర్శి డా॥ వి. ఎస్. మాంతీగారు వచ్చిరి.

RANIPEN
RANIPEN
SALES ASSOCIATION FORT

అశోకా అమ్లాహార్ ఆయిల్
కురులనుపెంచి మెదడునుబల్లగానుంచును
విజయాకెమికల్ మద్రాసు

గొప్ప ప్రారంభోత్సవము

1—5—43 మొదలు

పతిభక్తి (తెలుగు)

★ పి. యస్. శ్రీనివాసరావు బి. ఏ.
★ బి. టి. మూర్తి
★ కె. సూర్యనారాయణ
★ మేడూరి సుబ్బారావు
★ దాసరి సుభద్ర
★ టి. శాంతకుమారి
★ లీలాకుమారి
★ కనకరత్నం

మాటలు-పాటలు:—జంపన ఎం. ఎ., బి. యిడి.

కథ:—తాండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి.

డైరెక్టరు:—పి. యస్. శ్రీనివాసరావు బి. ఏ.

తయారు:—బొంబాయి స్టూడియోస్ లిమిటెడ్, బొంబాయి.

శ్రీ దుర్గా కళామందిరం — బెజవాడ

శ్రీ కృష్ణా సినీమా — రాజమండ్రి | శ్రీ వెంకటేశ్వర టాకీస్ — తెనాలి
అమృత్ టాకీస్ — గుంటూరు | స్టార్ సినీమా — బళ్లారి

త్వరలో ఈ క్రింది కేంద్రములలో విడుదల
కాకినాడ, విశాఖపట్నం, బెంగుళూరు, సికింద్రాబాదు.

For Bookings and Territorial Rights:
Apply to:—POORNA PICTURES,
Gandhinagar, Bezwada.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras.